నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
ఆదివారం | ఏప్రిల్ 06.2025 | www.navatelangana.com

సీపీఐ(ఎం) అఖిలభారత మహాసభల బహిరంగ సభకు తరలిన శ్రేణులు

నవ తెలంగాణ- మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి



సీపీఐ(ఎం) అఖిలభారత మహాసభల బహిరంగ సభకు శనివారం మహబూబ్ నగర్ జిల్లా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి ,జిల్లా కమిటీ సభ్యులు కడియాల మోహన్,సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆది విష్ణువర్ధన్లు తమిళనాడు రాష్ట్రం మధురైలో జరిగే సిపిఎం 24 మహాసభల ముగింపు బహిరంగ సభకు ఆదివారం రోజు వారు హాజరు కాబోతున్నారని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కడియాల మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు.

డీఎస్పీ కార్యాలయంలో శాంతి సమావేశం

నవ తెలంగాణ మహబూబ్‌నగర్



జిల్లా ఎస్పీ డి.జానకి, ఆదేశాల మేరకు శనివారం డిఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు అధ్యక్షతన, వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ అప్పయ్య ,టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇజాజ్‌ఉద్దీన్ సమన్వయంతో శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వివిధ మతాలకు చెందిన సమాజ పెద్దలు, శాంతి సభ్యులు హాజరై భాగస్వామ్యమయ్యారు. సమావేశంలో ఇటీవల నిర్వహించిన ఉగాది ,రంజాన్ పండగలు ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా జరిగిన విషయాన్ని డీఎస్పీ గుర్తు చేశారు.శాంతి భద్రతలను కాపాడుకోవడంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. సంఘంలో సమగ్ర అభివృద్ధికి శాంతి అవసరమనీ, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉందనీ ఆయన స్పష్టం చేశారు.

వరికి 'కంకినల్లి' తెగులు

- కాండం తొలిచే పరుగు..
- 50 శాతానికి పడిపోనున్న దిగుబడి
- ఆందోళనలో అన్నదాతలు



మహబూబ్‌నగర్‌లో 40లక్షల మంది వరిని ఆహారంగా తీసుకుంటున్నారు. అందుకే ఖరీఫ్,రబీ కలిపి ప్రతి ఏటా 15 లక్షల ఎకరాలలో వరిపంటను సాగు చేస్తున్నారు.అత్యధికంగా సాగు చేసే వరి పంటకు తెగుళ్లు సైతం అధికంగానే వస్తున్నాయి. రిజర్వాయర్లతో పాటు కెనాల్ కింద ఈ ఏడాది ఉమ్మడి జిల్లాలో సుమారు 5.50 లక్షల ఎకరాలు సాగయ్యింది. సాధారణంగా వచ్చే తెగుళ్లతో పాటు ఈసారి కంకినల్లి తెగులుతో రైతులు ఉక్కిరి బిక్కిరవుతున్నారు. మొదటి గింజలతో మొదలయ్యే ఈ తెగులు చివరి కంకి వరకూ వ్యాప్తి చెందుతోంది. దీంతో ఈ సారి వరి దిగుబడి 50 శాతానికి పడిపోయే అవకాశాలున్నాయని వ్యవసాయ అధికారులు తెలిపారు. తెగుళ్లను గుర్తించి సరైన నివారణ చర్యలు తెలియ జేయకపోవడం వల్లనే తెగుళ్లు విజృంబిస్తున్నాయని రైతు సంఘాల నాయకులు అన్నారు.

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

రైతు పండించే వరి. ఎకరాకు 40 కిలోల తూకంతో 50 నుంచి 60 బస్తాల దిగుబడి రావాలి.అయితే చుట్టుముట్టుతున్న తెగుళ్ల వల్ల దిగుబడి 50 శాతానికి పడిపోయే అవకాశాలున్నాయని అధికారులే చెబుతున్నారు.

నాణ్యమైన విత్తనాలు వాడినా...

తెగుళ్ల నివారణ కోసం రసాయానిక చర్యలు వాడినా తెగుళ్ల నియంత్రణ కావడం లేదు. తెగుళ్లలో ప్రధానంగా కాండం తొలుచు పురుగు, ఆకుముడుత,సుడిదోమ, తాటాకుతెగులు,ఆకునల్లి, కంకినల్లి, వరి, తామర పురుగులు, పచ్చదోమ తదితర తెగుళ్ల వరిపంటలను చుట్టు ముట్టుతున్నాయి. ఈ ఏడాది ప్రధానంగా కాండం తొలుచు, నల్లికంకి తెగుళ్ల అధికంగా సోకుతున్నాయి. నల్లి కంకి తెగులు పైరు కంకిదశలో ఉన్నప్పుడు మొదటి గింజలకు సోకుతున్నది. ఎంత నివారణ చర్యలు తీసుకున్నా. దీంతో పంట పూర్తి దెబ్బతింటుంది. ఈ ఏడాది ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా విజృంబిస్తోంది. తాజాగా కాండం తొలుచే పరుగులు సైతం వరికి తీవ్రంగా నష్టం వాటిల్లేలా చేస్తోంది. ఈ ఏడాది ఉమ్మడి జిల్లాలో వరిపంట 5.50 లక్షల ఎకరాలు సాగయ్యింది. గద్వాలలో 95 వేల ఎకరాలు, నాగర్‌కర్నూల్‌లో 1.70 వేలు, వనపర్తిలో లక్షా 15 వేలు, మహబూబ్‌నగర్‌లో 60 వేలు, నారాయణపేటలో 30 వేల ఎకరాలుసాగయ్యింది.నాగర్‌కర్నూల్ జిల్లాలోని తెలకపల్లి, బిజనపల్లి, తాడూరు, నాగర్‌కర్నూల్ మండలాల పరిధిలో ఈ తెగులు పంటలను పూర్తిగా నాశనం చేసింది. నాగసముద్రం, పాలెం, వడ్డెమాన్,నాగనూల్ చెరువుల పరిధిలో సాగయ్యిన 3 వేల ఎక రాలు పూర్తిగా తెగులుతో ఎండిపోయింది. బిజనపల్లి మండలం పాలెం రిజర్వాయరు పరిధిలో సాగు చేసిన లక్ష్మయ్య రెండు ఎకరాలు సాగు చేశారు. రెండు ఎకరాలలో పూర్తిగా కాండం తొలిచే తెగులు, కంకినల్లి తెగులుతో ఎండిపోయింది. నాగర్‌కర్నూల్ మండలం శ్రీకాంత్‌రెడ్డి ఐదు ఎకరాలలో వరి పంటను సాగు చేశారు. తెగులు వల్ల దిగుబడి 50 శాతానికి పడిపోయే అవకాశాలు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

గతంలో ఎప్పుడూ ఇంత దారుణం లేదు

కంకినల్లి తెగులు గతంలో ఎప్పుడూ లేదు. ఈసారి సాగు చేసిన ఐదు ఎకరాలలో పంట కంకితెగులు, కాండం తొలుచు తెగులు వల్ల పంట దిగుబడి 50 శాతానికి పడిపోయే అవకాశాలు ఉన్నాయి.



శ్రీకాంత్‌రెడ్డి రైతు,
గగ్గలపల్లి, నాగర్‌కర్నూల్ జిల్లా

రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి

వరి రైతులు కష్టాల్లో ఉన్నారు.వారు ఏడాదికేడాది గుర్తు తెలియని తెగుళ్లతో ఇబ్బందులు పడుతున్నారు. గతంలో ఒక కాండం తెగులు మాత్రమే ఉండేది. నష్ట పోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని కోరుతున్నాం.

శ్రీనివాసులు,
రైతు సంఘం జిల్లా కార్యదర్శి నాగర్‌కర్నూల్

రైతులు తెగుళ్ల నుంచి పంటను కాపాడుకోవాలి



ఈ ఏడాది గతంలో ఎప్పుడూ లేని విధంగా కంకినల్లి తెగులు వచ్చింది. నల్లికంకి తెగులు సోకితే ప్రోఫనోఫాస్‌తో పాటు సైఫర్ కలిపి పిచికారి చేయాలి. రైతులు పంటను కాపాడుకోవడానికి ఆధునిక వ్యవసాయ పద్ధతులను పాటించాలి.

బాల్‌రాజు, ఫర్టిలైజర్ యజమాని నాగర్‌ర్నూల్

మహనీయుల ఆశయసాధనకు కృషి: కలెక్టర్

- కులాంతర వివాహాలు చేసుకున్న 6 జంటలకు రూ.2.5లక్షల ఫిక్స్ డిపాజిట్ పత్రాల పంపిణీ



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

దళితుల,మహిళల అభ్యున్నతి, సామాజిక న్యాయం,సమాన అవకాశాల కోసం నిరంతరం పోరాడిన డా.బాబు జగ్జీవన్ రామ్ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు.శనివారం డా బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి పురస్కరించుకొని జగ్జీవన్ రామ్ తెలంగాణ చౌరస్తాలోని విగ్రహానికి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్పీ డి.జానకి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ ఆడిటోరియం లో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.అంబేద్కర్,డా.బాబు జగ్జీవన్ రామ్ లాంటి ఎందరో మహనీయులు పోరాటం కృషి ఫలాలు మనం అనుభవిస్తున్నాం అన్నారు.ఆనాడు అంటరాని తనం ,అస్పృశ్యత బలంగా ఉన్న సామాజిక పరిస్థితుల మధ్య బీహార్ రాష్ట్రం లో మారుమూల గ్రామం లో జన్మించి అత్యున్నత పదవులు అలంకరించారని అన్నారు.అత్యధిక కాలం కేంద్ర మంత్రిగా పని చేసిన గొప్ప నాయకుడు అని అన్నారు.కేంద్ర మంత్రిగా కార్మిక శాఖ, రవాణా శాఖ,,ఆహార ,వ్యవసాయ శాఖ,రక్షణ శాఖ,,రైల్వే శాఖ,కమ్యునికేషన్ శాఖ,భారత ఉప ప్రధానిగా కీలక పదవులు నిర్వహించారని అన్నారు..1971 భారత్ పాక్ యుద్ధ సమయం లో కేంద్ర రక్షణ శాఖ మంత్రిగా ఉన్న ఆయన బంగ్లాదేశ్ ఏర్పాటు లో కీలక పాత్ర పోషించారని అన్నారు.1974 లో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు హరిత విప్లవాన్ని ప్రారంభించి ఆహార ధాన్యాల కొరతకు పరిష్కారం చూపారని అన్నారు.జిల్లాలో రాజీవ్ యువ వికాసం ఎస్.సి.యువతకు ఆర్థిక తోడ్పాటు అందించనున్నట్లు తెలిపారు . తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓవేద్దుల కొత్వాల్ పను ప్రభుత్వ పథకాలకు పైన తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, పీసీసీ కార్యదర్శి వినోద్ కుమార్, సంజీవ్ ముదిరాజ్,జాతీయ మాల మహానాడు నాయకులు మంత్రి నరసింహయ్య తెలంగాణ దక్షిణ ప్రాంత ఎం.ఆర్పి.ఎస్ నాయకులు మల్లెపోగు శ్రీనివాస్ తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు బోయపల్లి నరసింహులు తెలంగాణ దళిత క్రిస్టియన్ క్రిస్టియన్ దండోరా నాయకులు మామిడి శామ్యూల్, జాతీయ మహిళల ఐక్యవేదిక అధ్యక్షులు కూచిమి లక్ష్మణ్,కె. .వి.పి.ఎస్.నాయకులు, కుర్మయ్య,ఎం. ఈ.ఎఫ్ నాయకులు యాదయ్య, షెడ్యూల్ కులాల సేవా సహకార సంస్థ ఇంచార్జీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకటరెడ్డి, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు

7న స్థానిక సమస్య లు పరిష్కరించాలని ధర్నా



నవతెలంగాణ- మహబూబ్ నగర్

పట్టణ స్థానిక సమస్యలు పరిష్కరించాలని ఏప్రిల్ 7న సోమవారం స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నాను నిర్వహిస్తున్నామని సీపీఐ(ఎం) టౌన్ కార్యదర్శి బొల్లె ఒక ప్రకటనలో చంద్రకాంత్ అన్నారు. మహబూబ్‌నగర్ పట్టణం నగరపాలక సంస్థగా అవతరించిందని ఈ కార్పొరేషన్ లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై కొన్ని వాటిలలో సిపిఎం సర్వే చేసిందన్నారు ప్రజలు చాలా విషయాలు సీపీఐ(ఎం) దృష్టికి తెచ్చారు.దివిటీపల్లి డబల్ బెడ్ రూమ్లో దగ్గర 1024 ఇండ్లు కలవని అన్నారు. రోడ్డు సౌకర్యం లేదన్నారు. అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నుండి డబల్ బెడ్ రూమ్ ల వరకు సీసీరోడ్డు వేయాలన్నారు. రైల్వే బ్రిడ్జి కింద లైట్లు వేయాలన్నారు. డ్రైనేజీ పైపులు పగిలి దుర్వాసన వస్తుందన్నారు. ఖాళీగా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లను తక్షణమే ఆరులైన వారికి పంపిణీ చేయాలన్నారు. పై సమస్యలు పరిష్కారం కోసం జనం సోమవారం ఎమ్మార్వో కార్యాలయానికి తరలిరావాలని చంద్రకాంత అన్నారు. కార్యక్రమంలో రాజకుమార్,ప్రశాంత్, భరత్, ప్రవీణ్, పాండు, భాస్కర్ పాల్గొన్నారు.

ప్రణీల్ చందర్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ- జడ్చర్ల

ఘనంగా రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్ జన్మదిన వేడుకలను, మాజీ మంత్రివర్యులు, డా,సి.లక్ష్మారెడ్డి నమ్మిన వ్యక్తిగా,ఎల్లప్పుడు తోడుగా ఉంటూ, అందరిని ఆప్యాయంగా పలకరించే నాయకుడు,యువతకు ఏ కష్టం వచ్చిన నేనున్నా అంటూ ముందుకు వచ్చే ప్రజా నాయకుడు,రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్ జన్మదినం జడ్చర్ల లో ఘనంగా నిర్వహించారు. వివిధ మండలాల యూత్ వింగ్ అధ్యక్షులు శాలువా తో సత్కరించి కేక్ కట్ చేయించారు. కార్యక్రమంలో బీఆర్ ఎస్ పార్టీ జడ్చర్ల మండల యువత అధ్యక్షులు వల్లూరు వీరేష్,రాజాపూర్ యువత అధ్యక్షుడు బంగారి వెంకటేష్,బాలానగర్ యువత అధ్యక్షుడు సుప్ప ప్రకాష్,నవాబుపేట యువత అధ్యక్షుడు శ్రీను,మిడ్జిల్ మండల యువత అధ్యక్షుడు పట్నం బంగారు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-గండీడ్



మండల పరిధిలోని జంగంరెడ్డి పల్లి గ్రామానికి చెందిన నామాల ఆనంద్ తల్లి మృతి చెందడంతో విషయం తెలుసుకున్న పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి శనివారం ఆమె కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ, పదివేల ఆర్థిక సహాయం అందజేశారు. గత రెండు రోజుల క్రితం కొండ్రెడ్డిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్త మాలే కాడి పెద్ద వెంకటయ్య గుర్తుతెలియని వాహనం ఢీకొని మృతి చెందారు.విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మాచారం శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ హనుమంతు, పట్లోళ్ల రమేష్ రెడ్డి, రామచంద్రారెడ్డి,లాలు,శీను బీఆర్ఎస్ సీని యర్ నాయకులు అశోక్ గౌడ్, భీమయ్య ,భూమా మొరంబాయ్ శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రాములు,కేశవులు,షిరాజ్ భాయ్, ఏర్పుల వెంకటయ్య,గుడిసె అంజీలయ్య పాల్గొన్నారు.

దళితుల సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ కు వినతి

నవ తెలంగాణ మహబూబ్ నగర్



జిల్లాలోని దళితుల సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కు కేవీపీఎస్ నాయకులు వినతి పత్రం ఇచ్చారు. శనివారం బాబు జగ్జీవన్ రామ్ 1 18వ జయ ంతిని శనివారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా కెవిపిఎస్ ఆధ్వర్యంలో జగ్జీవన్ రావ్ తెలంగాణ చౌరస్తా లో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ కళాభవన్ లో జరిగిన బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకల్లో దళితుల సమస్యలపై కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాణిక్యం రాజు ఎం కురుమయ్య మాట్లాడుతూ ముఖ్యంగా గ్రామాలలో నేటికీ కొనసాగుతున్న కుల వివక్షత, అంటరానితనంపై, ప్రభుత్వపరంగా దళితులకు ఆలయ ప్రవేశం కల్పించాలని కోరారు. సంఘం జిల్లా అధ్యక్షులు సంధ్య పోగు వినోద్ కుమార్ పాల్గొన్నారు. కెవిపిఎస్ నాయకులు, వెంకటేష్, మనోహర్,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రాముని విగ్రహ దాత 'తిరుపతి'

నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ అభయ ఆంజనేయ స్వామి ఆలయానికి చేరుకున్న శ్రీ రామ చంద్రప్రభువు 40,000/- రూపాయలతో భగవాన్ శ్రీ రామ విగ్రహ దాత .తిరుపతి బాలానగర్ మండల కేంద్రంలో హనుమాన్ దేవాలయం ముందు ఆదివారం శ్రీ రామ శోభాయాత్ర కోసం ఆంజనేయ స్వామి ఆలయానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత,జిల్లా ఓబీసీ చైర్మన్ తిరుపతి విరాళంగా ఇచ్చారు.ఆదివారం బాలానగర్‌లో శ్రీ సీత రామ కళ్యాణం తర్వాత అన్నదానం , శోభ యాత్ర ఉంటుంది..కార్యక్రమం లో గ్రామ పెద్దలు,కమిటీ సభ్యులు మరియు యువకులు పాల్గొన్నారు.

ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి

- రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబెద్దుల కొత్వాల్,కలెక్టర్ ,నాయకులు

బాబు జగ్జీవన్‌రామ్ సేవలు మరువలేనివి





నవతెలంగాణ- మహబూబ్‌నగర్

భారతదేశ మాజీ భారత ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావు దేశానికి చేసిన సేవలను ఎప్పటికీ మరువలేమని తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబెద్దుల కొత్వాల్ అన్నారు. శనివారం తెలంగాణ చౌరస్తాలు బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయనతో పాటు కుల సంఘాలు ప్రజాసంఘాల నాయకులు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.కార్యక్రమంలో సీనియర్ నాయకులు సత్తూర్ చంద్రకుమార్ గౌడ్,టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు, సంజీవ్ ముదిరాజ్, ఎస్ వినోద్ కుమార్, మూడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, గ్రంథాలయ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ అనిత మధుసూదన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ జిల్లా, ఎస్సీ,బీసీ, మైనారిటీ సెల్,పట్టణ, మహిళా, యువజన, సేవాదళ్ కాంగ్రెస్ నాయకులు, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

హన్వాడ :మండలకేంద్రంలో దళిత నాయకులు, బుద్దిస్ట్ సొసైటీ అఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు పి బాల కిష్టయ్య తెలంగాణ సర్వీస్ వర్కర్స్ రాష్ట్ర కార్యదర్శి నాగన్న ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు.ముందుగా అయన చిత్రపటానికి పూల మాలు వేసి ఘనంగా నిర్వహి ంచారు.కార్యక్రమంలో దళిత నాయకులు పతేపురం వెంకటయ్య ,బాలు, బాల కిష్టయ్య పాల్గొన్నారు.


గండీడ్ : బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతిని మండల కేంద్రంలోనిఅంబేద్కర్ విగ్రహం దగ్గర శనివారం ఘనంగా నిర్వహించారు.పలువురు నాయకులుఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.స్వాతంత్ర్య సమరయోధులు, సంఘ సంస్కర్త,భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జితేందర్ రెడ్డి అన్నారు.ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు బోర్ కృష్ణయ్య, మండల కాంగ్రెస్ పార్టీవర్కింగ్ ప్రెసిడెంట్ ర్యాగారి శ్రీనివాస్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ గిరామోని లక్ష్మి నారాయణ,ఎస్సి సెల్ మండల అధ్యక్షులు కప్లాపూర్ ఆశన్న, వెన్నచేడ్ మాజీ సర్పంచ్ గంగుల పుల్లారెడ్డి,భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు గుముడాల చెన్నప్ప, అంచన్ పల్లి చెన్నారెడ్డి,ర్యాగారి రాంరెడ్డి,మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు హస్నాబాద్ వెంకటయ్య, సల్కర్ పేట్ మాజీ సర్పంచ్ ఉషన్న,మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు కోట్యా నాయక్, జంగం రెడ్డి పల్లి తిరుపతయ్య, వివేకానంద్,కొండాపూర్ దస్తయ్య, డాక్టర్ రాములు, మొగులయ్య గౌడ్, కోస్గి హనుమంతు, చిట్లపల్లి మల్కయ్య, లక్ష్మారెడ్డి, కొండారెడ్డి, చిన్నవార్వాల్ ఆంజనేయులు గౌడ్,కొండాపూర్ తిరుపతయ్య,కయ్య ఆనంతయ్య,సిరాజ్,బాల కిష్టయ్య, మల్లయ్య, శ్రీనివాస్,భిక్షపతి, ఎరుకలి కృష్ణ,వేపూర్ వెంకటేష్, పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ డెస్క్ : బాబు జగ్జీవన్ రాం జయంతిని పురస్కరించుకుని నవాబుపేట మండల పరిధిలోని లింగం పల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచా యతీ కార్యదర్శి స్వేత ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మహిళా సంఘం అధ్యక్షురాలు లక్ష్మమ్మ కాంగ్రెస్ నాయకులు కొనింటి నర్సింలు, జింకల రాములు ,జింకల నవీన్ ,హన్మంతు పెంటయ్య ,కొంగళ్ళ కృష్ణయ్య, కుమ్మరిరామకృష్ణ,ఆశావర్కర్ సుశీల పాల్గొన్నారు.

మహమ్మదాబాద్ : మహమ్మదాబాద్ మండల పరిధిలోని జూలపల్లి,మొకర్లబాద్,దేశయి పల్లి గ్రామాలలో జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గొప్ప కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి ప్రజల వద్దకు వెళ్లి ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు తెలిపారు. ఈ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కే యం నారాయణ ,టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఈ రాములు,మాజీ ఎంపీపీ శాంతి రంగ్య, బీసీసెల్ మండల అధ్యక్షుడు ముకుందం, అంబేద్కర్ అవార్డు గ్రహీత ఈ పవన్ కుమార్,మాజీ ఎంపిటిసి వెంకట్ రాములు, ఈసా బస్రావి తదితరులు పాల్గొన్నారు.

సామాజిక ఉద్యమకారుడు శంకరయ్య: టిఎస్‌యూటీఎఫ్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా ఆడిట్ కమిటి సభ్యులుగా పనిచేస్తూ మరణించిన శంకరయ్య సామాజిక ఉద్యమకారుడని, ఆయన సేవలు చిరస్మరణీయం టిఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. జంగయ్య అన్నారు. శనివారం మెట్టుగడ్డలోని ఆర్‌వీఎం మీటింగ్ హాలులు శంకరయ్య సంస్మరణ సభ నిర్వహించి వారి కుటుంబానికి సంక్షేమ నిధి రాష్ట్ర కార్యదర్శి జి.వి. నాగమల్లేశ్వర రావు చేతుల మీద గత రెండు సంవ త్సరాలుగా 38 కుటుం బాలను 6 లక్షలుచెక్కును అంద చేశారు.కార్యక్ర మంలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.రవికుమార్, ఎన్.వెంకటేష్, రాష్ట్ర కమిటి సభ్యులు ఎస్. కిష్టయ్య, జిల్లా ఉపాధ్యక్షులు పి.ఉమాదేవి, ఆర్. నర్సి ములు, జిల్లా కోశాధి.కారి వి.భాస్కర్, జిల్లా ఎఫ్ డబ్లుఎఫ్. జిల్లా కన్వీనర్ డి.అజయ్,జిల్లా కార్యదర్శులు మన్యం, వేణుగోపాల్, హేమంత్ కుమార్, కిష్ట్యా నాయక్ వెంకటయ్య, సుదర్శన్, జయంతి, ఖాదరయ్య జిల్లా ఆడిట్ కమిటి కన్వీనర్ కె.శివరాజ్ జిల్లా కమిటి సభ్యులు ,నాయకులు పాల్గొన్నారు..

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

నవతెలంగాణ-గండీడ్



మండలంలోని వెన్నచెడ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల వార్షికోత్సవాన్ని శుక్రవారం ప్రధానో పాధ్యాయులు ఎస్.మల్లికార్జున్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా సేవా రత్న అవార్డు గ్రహీత డాక్టర్ వెన్న ఈశ్వరప్ప, ప్రధానవక్త కృష్ణ స్వామి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి మంచి విజయాలను సాధించాలని సూచించారు.గతంలో ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు వివిధ ప్రభుత్వ ఉద్యోగులుగా ఎంపికైన వారిని శాలువాలతో సన్మానించారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఇంకా ఎన్నో ఉన్నత స్థానాల్లో ఉండాలని పాఠశాలకు గ్రామానికి,మంచి పేరు తేవాలని సూచించారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం లక్ష్యమే కాంగ్రెస్ ప్రభుత్వం

- కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటేష్ గౌడ్

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

నవాబుపేటమండల పరిధిలోని దేపల్లి గ్రామంలో సన్నబియ్యం పథకాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటేష్ గౌడ్ ప్రారంభించి లబ్దిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు కూడా సంపన్నులతో సమానంగా సన్నబియ్యం తినే విధంగా సన్న బియ్యం అందించాలని గొప్ప ఆలోచన చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన అని అన్నారు.ఉగాది పర్వదినం సందర్భంగా ఈ పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీలర్ నారాయణ గ్రామ నాయకులు రాములు విశ్వనాథ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
వనపర్తి
ఆదివారం | ఏప్రిల్ 6, 2025 | www.navatelangana.com

ఇందిరమ్మ నమూనా ఇళ్లు పరిశీలన



నవతెలంగాణ- వనపర్తి

వనపర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్మించిన ఇందిరమ్మ నమూనా ఇంటి నిర్మాణాన్ని శనివారం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, కలెక్టర్ ఆదర్శ సురభి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద,మధ్య తరగతి కుటుంబాలు అతి తక్కువ ఖర్చులో అత్యాధునిక హంగులతో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం చేసుకోవచ్చన్నారు. వనపర్తిలో గృహ నిర్మాణ శాఖ అధికారులు నిర్మించిన ఇందిరమ్మనమూనా ఇంటిని సందర్శించి ఏమైనా అనుమానాలు ఉంటే నివృత్తి చేసుకోవచ్చని ఎమ్మెల్యే సూచించారు. వారి వెంట డీసీసీబీ చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, ఆర్డీవో సుబ్రహ్మణ్యం తదితరులు ఉన్నారు.

హోటళ్లు, రెస్టారెంట్లలో తనిఖీలు

నవతెలంగాణ -పెబ్బేరు



పెబ్బేరు పురపాలక కేంద్రంలోని హోటళ్లు, రెస్టారెంట్లలో శనివారం మున్సిపల్ కమిషనర్ అశోక్‌రెడ్డి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా తినుబండారాలు, భోజనంలో నాణ్యత, పరిశుభ్రతను పరిశీలించారు. నాణ్యత, పరిశుభ్రతను పాటించని పలు హోటళ్ల యాజమాన్యాలకు జరి మానా విధించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ హోటళ్లలో తాజా కూరగా యలు, మాంసం వాడాలని నిలువ ఉంచిన వాటిని వాడరాదని సూచించారు. నాణ్యతా ప్రమాణాలు పాటించని హోటళ్లపై జరిమానా తో పాటు సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట మున్సిపల్ మేనేజర్ గణేష్ బాబు, ఇంజనీర్ యోగేష్ కుమార్, జవాన్ రాజు మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు



సమావేశంలో మాట్లాడుతున్న పుట్టా ఆంజనేయులు

నవతెలంగాణ-వనపర్తి

రాష్ట్రంలో అంగన్వాడీల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ గౌరవాధ్యక్షుడు పుట్ట ఆంజనేయులు డిమాండ్ చేశారు. తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం)వనపర్తి జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షురాలు జి. శారద అధ్యక్షతన సిఐటియు కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం.రాజు, జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు, మినీ టీచర్లు, ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులకు తదితర స్కీమ్ వర్కర్స్‌ను 2013లో ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ తీర్మానం 45 ప్రకారం కార్మికులుగా గుర్తించాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కనీస వేతనాలు 26వేలు ఇవ్వాలని , అంగన్వాడీలకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ చెల్లించాలని, గుజరాత్ హైకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలను పర్మినెంట్ చేయాలని ,అసంఘటిత కార్మికులకు సమగ్ర శాసనం చేయాలని, సంక్షేమ పథకాలు అన్ని రంగాల కార్మికులకు వర్తింపచేయాలని, స్త్రీ శిశు సంక్షేమ శాఖకు నిధులు పెంచాలని, ఐసీడీఎస్ ను వ్యవస్థ గతం చేయాలని, ఆరేళ్ల లోపు పిల్లలందరికీ బాల్య సౌరక్షణ విద్య మరియు అభివృద్ధికి సంబంధించిన ప్రాథమిక రాజ్యాంగ హక్కును నిర్ధారించడానికి మరియు దానికి తగిన బడ్జెట్ కేటాయింపులను నిర్ధారించడానికి చట్టాన్ని రూపొందించాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు సంతకాల సేకరణ చేసి ఇప్పటికే పంపడం జరిగిందని రాష్ట్రపతి ప్రభుత్వాన్ని ఆదేశించి అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీ టీచర్లు హెల్పర్లకు వడ్డీతో సహా గ్రాట్యూటీ చెల్లింపు చేయాలని రాష్ట్రపతి ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరడం జరిగింది. ఈ సమస్యలు పరిష్కారం కాకపోతే మే 20న కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా దేశ వ్యాప్త సమ్మెకు అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు, మినీ టీచర్లు మెయిన్ టీచర్ గా ప్రమోషన్ పొందినవారు, సెంటర్లు బందు చేసి సమ్మె చేస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బిలి నిక్సన్, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి నారాయణమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు బి.కవిత, వనపర్తి ప్రాజెక్టు అధ్యక్షురాలు జి. జ్యోతి, వనపర్తి జిల్లా నాయకులు అరుణ, కవిత, భాగ్యమ్మ, భాగ్యలక్ష్మి, రాజేశ్వరి, మహేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

రైళ్లలో మహిళలకు భద్రత ఏది

- ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర కో కన్వీనర్ భాగ్యలక్ష్మి

నవతెలంగాణ-వనపర్తి

రైలులో అర్ధరాత్రి వాష్ రూమ్ కు వెళ్లిన ఆటీజం (వికలాంగురాలు) బాలికపై లైంగిక దాడి చేసిన నిందితుణ్ణి కఠినంగా శిక్షించాలని ఎన్‌పి ఆర్ డి మహిళా విభాగం రాష్ట్ర కో కన్వీనర్ భాగ్యలక్ష్మి, రాష్ట్ర కమిటీ సభ్యురాలు మంగమ్మ ఏ.లక్ష్మి శనివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైళ్లలో వరుసగా మహిళలపై లైంగిక దాడులు, అత్యాచారాలు పెరిగిపోతున్నాయి. మార్చి నెలలో మేడ్చల్ కు వెళ్లే ఎంఎంటిఎస్ రైలులో బాలికపై అత్యాచార యత్నం ఘటన మరువకముందే మళ్ళీ వికలాంగురాలిపై లైంగిక దాడి జరిగిందన్నారు. రైలులలో మహిళలకు భద్రత లేదనే దానికి ఈ మధ్యలో జరిగిన ఘటనలే నిదర్శనమన్నారు. రైల్వే భద్రత వైఫల్యం మూలంగానే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని, మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. రైళ్లల్లో పోలీస్ భద్రత పెంచాలని, మహిళలకు రక్షణ కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, బాలికపై లైంగిక దాడి చేసిన నిందితునిపై 2016 ఆర్‌పిడి చట్టం ప్రకారం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

నిరుపేదల సంక్షేమమే ధ్యేయం: ఎమెల్యే



నవతెలంగాణ-వనపర్తి

నిరుపేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. శనివారం వనపర్తి మండలం చిట్యాల గ్రామంలోని 36, 37వ రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ ప్రారంభ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సామాన్యులకు సంపన్నులకు సమాన భోజనం అందించా లన్న ఉద్దేశంతో సన్నబియ్యాన్ని పంపిణీ చేసే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. ఈ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంతో ప్రభుత్వానికి రూ.5173 కోట్లు అదనంగా భారం పడుతుందని అయినా నిరుపేదలు సైతం సన్న బియ్యంతో భోజనం చేయాలన్న తలంపుతో ఈ సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. వనపర్తిలో 324 రేషన్ దుకాణాలకు సంబంధించి ప్రతినెల 3309మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పంపిణీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం

- జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే మేఘారెడ్డి
- నివాళులర్పించిన అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజాసంఘాల నాయకులు

నవతెలంగాణ- వనపర్తి

స్వాతంత్ర్య సమరయోధులు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. శనివారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ ఆదర్ష్ సురభి, ఎస్పీ గిరిధర్ రావుతో పాటు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమ కోసం అలుపెరుగని కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు. ఆయన జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారికోసం ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు తీసుకొస్తుందని చెప్పారు. రాబోయే రోజుల్లో జిల్లాలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ పేరుతో అణగారిన వర్గాల పిల్లల ఉజ్వల భవిష్యత్‌కు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యాలయాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. త్వరలోనే ఎంపీ మల్లు రవి ఆధ్వర్యంలో జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేసి షెడ్యూల్డ్ కులాల సమస్యలపై చర్చించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో బాబూ జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ల పేరుతో భవనాల ఏర్పాటుకు కూడా కృషి చేస్తామని చెప్పారు. అంతేకాకుండా వనపర్తి లో నిర్మించిన టౌన్ హాల్ కు కూడా అంబేద్కర్ పేరు పెట్టి ప్రారంభిస్తామని ఎమ్మెల్యే చెప్పారు. కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భారత తొలి ఉప ప్రధానిగా, రక్షణ శాఖ మంత్రిగా, వ్యవసాయ శాఖ మంత్రిగా కీలక పాత్ర పోషించారని చెప్పారు. బాబు జగ్జీవన్ రామ్ ఆశించిన విధంగా ప్రతి ఒక్కరు వ్యక్తిగత సంస్కరణతో, మంచి విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఎస్పీ గిరిధర్ రావుల మాట్లాడుతూ సమాజంలో సమున్నత స్థాయికి ఎదగడమే మన లక్ష్యం ఉండాలని, అది మనం వ్యక్తిగతంగా మంచి ఆలోచనలతో ఉన్నప్పుడే సాధ్యమవుతుందని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా సిసిటీవీ కెమెరాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, బాబు జగ్జీవన్‌రామ్, అంబేద్కర్ విగ్రహాల సంరక్షణకు కూడా సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. అదేవిధంగా జిల్లాలో అంటరానితనం, అణగారిన వర్గాల పట్ల వివక్షతను పారద్రోలేందుకు జిల్లా పోలీస్ శాఖ తరపున పకడ్బందీ చర్యలు తీసుకుంటామని చెప్పారు. డీసీసీబీ చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ యాదయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మల్లికార్జున్, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ నాయకులు గంధం ఘట్టన్న, భోజరాజు, గంధం నాగరాజు, కోళ్ల వెంకటేష్, మేషక్, మీసాల రాము, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పోలీసు కార్యాలయంలో..

వనపర్తి రూరల్ : జిల్లా పోలీసు కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్పీ రావుల గిరిధర్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయమని, ప్రజాస్వామికులు. స్వాతంత్ర్య పోరాట యోధుడు, మంచి పాలనా దక్షత కలిగిన నాయకుడు, అణగారిన వర్గాల అభ్యుదయానికి కృషిచేసిన భారత అమూల్య రత్న, దేశంలో సామాజిక న్యాయం కోసం కృషి చేసిన గొప్ప వ్యక్తి, డా. బాబు జగ్జీవన్ రామ్ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సీఐ నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు అప్పలనాయుడు, శ్రీనివాస్, డీసీఆర్బి ఎస్సై తిరుపతి రెడ్డి, శిక్షణ ఎస్సైలు, వేణుగోపాల్, నరేష్, హిమబిందు, దివ్య, డీసీఆర్బీ, ఎస్బి, ఐటీకోర్, సీసీఎస్, క్లూస్ టీం, సిబ్బంది మరియు కార్యాలయ సిబ్బంది తదితరులున్నారు.

పెబ్బేరు మండలంలో..

పెబ్బేరు: మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రాం జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బాబు జగ్జీవన్‌రాం స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త, రాజకీయవేత్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాసులు గౌడ్, మండల అధ్యక్షుడు విజయవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వెంకట రాములు, సురేంద్ర గౌడ్, జగదీశ్వర్ రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, సత్యనారాయణ, సునీల్, బుర్ర మోని రాముల యాదవ్, రణధీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వీపనగండ్లలో..

వీపనగండ్ల: మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో బాబు జగ్జీవన్‌రాం జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్‌రాం చిత్రపటానికి తహసీల్దార్ కురుమూర్తి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగ్జీవన్‌రాం భారత ఉప ప్రధానిగా, వివిధ శాఖ మంత్రులుగా పనిచేశారని, ఆయన గొప్ప సంఘసంస్కర్త అని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మదనాపురం మండలంలో..

మదనాపురం: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ అబ్రహం లింకన్ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు, సంఘసంస్కర్త బాబు జగ్జీవన్‌రాం అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడ్డారని కొనియాడారు. యువత ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది నరసింహ, ఆనంద్, శ్రీనివాసులు, సుమంత్, పోలీసు సిబ్బంది, ఆయా పార్టీల నాయకులు జగదీష్, మహేష్ కుమార్, రాజు, బాలస్వామి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్





మదనాపురంలోనివాళులర్పిస్తున్న తహసీల్దార్, కార్యాలయ సిబ్బంది



పెబ్బేరులో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



వీపనగండ్లలో నివాళులర్పిస్తున్న తహసీల్దార్, పంచాయతీ కార్మికులు

చుక్కా నాగన్నకు ఘన నివాళి



నవతెలంగాణ- వనపర్తి

వనపర్తి పట్టణ అంబేద్కర్ చౌక్‌లో శనివారం సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ చుక్క నాగన్న 10వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్మారక స్థూపం వద్ద నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీపీఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి.జబ్బార్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం పట్టణ కమిటీ సభ్యులు గంధం మదన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పుట్ట ఆంజనేయులు, ఎం.డి జబ్బార్ ప్రసంగిస్తూ చుక్క నాగన్న వనపర్తి పట్టణంలో ఒక సమరశీల నాయకుడిగా సీపీఎం పార్టీలో పని చేశారని కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికుల పక్షాన సమశీల ఉద్యమాలు నిర్మించారన్నారు. వనపర్తి పట్టణం, నియోజకవర్గంలో పేదలకు ఎక్కడ సమస్య వస్తే అక్కడ వెళ్లి వాళ్లను ఐక్యం చేసి పెత్తందారులు, భూస్వాములకు వ్యతిరేకంగా సమరశీల ఉద్యమాలు నిర్మించారని అన్నారు. వనపర్తి పట్టణంలో రైస్ మిల్ హమాలీల సంఘం, వనపర్తి వ్యవసాయ మార్కెట్ హమాలి సంఘం, వనపర్తి పట్టణ బజార్ హమాలి సంఘం, తోపుడుబండ్ల కార్మిక సంఘం, భవన నిర్మాణ కార్మిక సంఘాలను ఏర్పాటు చేయడం జరిగింది. సంఘాలను నిర్మించడమే కాక వారి హక్కుల సాధన కోసం యాజమాన్యంతో గట్టిగా నిలబడి కార్మిక వర్గ పక్షపాతిగా పనిచేశారని, అనేక కూలి రేట్ల పెంపు కోసం ఉద్యమించారని అన్నారు. అనేక సందర్భాల్లో పోలీస్ స్టేషన్లో సమస్యలు వచ్చినప్పుడు పోలీసు అధికారులతో కూడా సమంశీలంగా మాట్లాడి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశారని కొనియాడారు. వనపర్తి పట్టణము రాయి గడ్డలో రాయి గడ్డను ఎర్రగడ్డ గా మార్చిన గొప్ప నాయకుడు అని వనపర్తి పట్టణ ప్రజా సమస్యలపై స్థానిక సమస్యలపై ఉద్యమాలు నిర్మించారని అన్నారు.పట్టణంలో మాజీ కౌన్సిలర్ గా కూడా పని చేశారని, కాగితాల బలరాం, చుక్క నాగన్న, ఆశీర్వాదం, వనగంటి ఈశ్వర్లు బలమైన ఉద్యమాలు వనపర్తి పట్టణంలో నిర్వహించారు. వారి ఆశయ సాధన కోసం పనిచేయడమే మనం వారికి ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. సిపిఎం అఖిలభారత 24వ మహాసభలు ఏప్రిల్ 2 నుండి 6 వరకు తమిళనాడు రాష్ట్రంలోని మధురై నగరంలో విజయవంతంగా జరుగుతున్నాయని ఆ మహాసభ ఇచ్చిన పిలుపులు అన్నింటిని జయప్రదం చేయడమే కామ్రేడ్ చుక్క నాగన్న గారికి ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. కామ్రేడ్ చుక్క నాగన్న వర్ధంతిలో సిపిఎం పట్టణ నాయకులు జి. బాలరాజు, నందిమల్ల రాములు, గంధం గట్టయ్య, జి .రాబర్ట్, సి పుల్లయ్య , ఏ. రమేశ్ , ఎల్. బీసన్న, జి. రత్నయ్య, ఏ. గట్టయ్య జీ .రాములు, గంధం ఆంజనేయులు, జి. బాలపీరు తదితరులు పాల్గొన్నారు.

సీతమ్మకు కాంగ్రెస్ నాయకుల శుభాకాంక్షలు



నవతెలంగాణ-మదనాపురం

తెలంగాణ రాష్ట్ర బాలల పరిరక్షణ కమిషన్ చైర్మన్‌గా నియమితులైన మాజీ ఎమ్మెల్యే కొత్తకోట సీతాదయాకర్ రెడ్డిని శనివారం మదనాపురం మండల కాంగ్రెస్ నాయకులు, యువకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అక్కల మహదేవన్ గౌడ్, నాయకులు సాయిబాబ, కొండన్న, నరసింహులు, ముమ్మళ్ల మహేందర్, కృష్ణయ్య శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

రేపు ఎన్‌పీఆర్‌డీ జిల్లా కమిటీ సమావేశం

నవతెలంగాణ-వీపనగండ్ల

వనపర్తి జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో సోమవారం జాతీయ వికలాంగుల పోరాట సంఘం(ఎన్‌పీఆర్‌డీ) జిల్లా కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రభుస్వామి శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశానికి ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర అధ్యక్షుడు అడిమయ్య హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో వికలాంగుల సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు పెన్షన్ పెంపు, వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి జిల్లాలోని ఎన్‌పీఆర్‌డీ కమిటీ సభ్యులు , వికలాంగులు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.

ఆసత్య ప్రచారాలను నమొద్దు

- డాక్టర్ భరత్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-పెబ్బేరు

వనపర్తి జిల్లాలో గత రెండు, మూడు రోజుల తమ ఆస్పత్రిపై సోషల్ మీడియాలో కొందరు అసత్య ప్రచారాలు చేస్తున్నారని వాటిని నమొద్దని సరోజినీ హాస్పిటల్ డాక్టర్ భరత్ కుమార్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఏ పేషెంట్ ఫొటో వాడుకొని సోషల్ మీడియాలో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారో ఆ పేషెంట్‌కు చికిత్స కొనసాగుతోందన్నారు. ఆయన ఆరోగ్యం మెరుగవుతోందని పేర్కొన్నారు. చికిత్స కొనసాగుతుంతో లేదనే విషయాన్ని పేషెంట్ విద్యాసాగర్, ఆయన భార్యను అడిగి తెలుసుకోవచ్చు న్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ- వనపర్తి రూరల్

చిమనగుంటపల్లి గ్రామానికి చెందిన గోర్ల వెంకటయ్య మృతి చెందగా బాధిత కుటుంబానికి 1993-94 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు రూ.20 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అప్పటి గురువు బలరాం మూర్తి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గంధం మన్మోహన్, గంధం కిషోర్, బి.మన్యం, సూగూర్ రాజు, అలీం, సర్వర్, హైమద్, ఖాదర్ పాషా, గంధం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను విజయవతం చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆది
- మహా సభల పోస్టర్లు విడుదల



నవతెలంగాణ- వనపర్తి

ఖమ్మంలో ఈ నెల 25,26,27 తేదీల్లో జరిగే ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర 5వ మహాసభల వాల్ పోస్టర్‌ను జిల్లా కార్యదర్శి ఎం.ఆది, నాయకులు శనివారం ఆవిష్కరించారు. ఆది మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 10 లక్షల సభ్యత్వంతో అతి పెద్ద విద్యార్థి సంఘంగా ఎస్ఎఫ్ఐ ఉందని, రాష్ట్రంలో నిత్యం విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం పోరాడుతుందన్నారు. విద్యాసంస్కరణలు పేరుతో విద్యరంగంలో తీసుకువస్తున్న నూతన విధానాలను వ్యతిరేకిస్తూ, విద్యార్థులందరిని ఐక్యం చేసి దేశవ్యాప్తంగా అనేక పోరాటాలు నడుపు తోందన్నారు. ప్రస్తుతం కేంద్రంలోని పాలకులు విదేశీ యూనివర్సిటీలను దేశ విద్యరంగంలోకి అనుమతిస్తూ కార్పొరేట్, ప్రైవేట్ సంస్థలను విద్యారంగంలోకి ఆహ్వానిస్తున్నారు. నూతనంగా అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని మరింత సంక్షోభంలోకి నెట్టే విధానాలు అమలు చేస్తుందని రాష్ట్రంలో పెండిరగ్ స్కాలర్‌షిప్స్, ఫీజురీయంబర్స్ విడుదల చేయాలని, సంక్షేమ, గురుకుల వసతిగృహాలకు మెస్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలని, స్వంత భవనాలు నిర్మించాలని పాఠశాలలకు మౌలిక సదుపాయాలు కల్పించి సమస్యలు పరిష్కారం చేయాలని నిరంతరం పోరాడుతుందన్నారు. భవిష్యత్తు తెలంగాణ రాష్ట్ర విద్యారంగ పరిరక్షణకు, విద్యార్థి పోరాటాలకు దిక్సూచి కానున్న ఎస్ఎఫ్ఐ 5వ రాష్ట్ర మహాసభలను విద్యార్థులు, మేధావులు, సామాజిక వేత్తలు అందరూ కలసి జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ఆదిల్, వెంకట్, సోహెల్, దేవన్ష్, మాసుం, గోవింద్,అషేక్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీరు వృథా.. పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ -వీపనగండ్ల

కొన్ని గ్రామాల్లో తాగునీటి కోసం జనం అల్లాడుతుంటే.. ఇక్కడేమో వృథాగా మొరిపోలౌతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని మండల ప్రజలు వాపోతున్నారు. మండల పరిధిలోని సంపత్‌రావుపల్లి గ్రామ సమీపంలో మిషన్ భగీరథ నీరు వృథాగా పోతున్నాయని గ్రామస్తులు పేర్కొంటున్నారు. సంపత్‌రావువల్లి నుంచి సింగవరం గ్రామానికి వెళ్లే భగీరథపైపు లీకేజీ కావడంతో శుక్రవారం సాయంత్రం నుంచి తాగునీరు వృథాగా కాలువలోకి వెళ్తున్నాయన్నారు. రెండు రోజులుగా నీరు వృథాగా పోతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు ఫిర్యాదు చేసినా మరమ్మతులు చేపట్టడం లేదని వారు ఆరోపించారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి పైప్ లీకేజీని సరి చేసి తాగునీటి వృథాను అరికట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



సంపత్‌రావుపల్లి గ్రామ సమీపంలో వృథాగా పోతున్న మిషన్ భగీరథ నీరు

ముళ్ళకంపలను తొలగించాలి

- కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటికాశన్న



నవతెలంగాణ- తెలకపల్లి

దళిత వాడను ఆనుకొని ఉన్న ముళ్ళకంపలను తొలగించాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న అన్నారు. శనివారం మండల పరిధిలోని చిన్న ముద్దునూరు గ్రామంలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో దళితుల సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితవాడకు ఆనుకొని పిచ్చి మొక్కలు, కంపతార చెట్లు ఉండడం వలన దళితుల ఇల్లులకు పాములు, అడవి పందులు వస్తున్నాయని, ఈ విషయాన్ని మండల అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దళితవాడలో వీధి దీపాలు సరిగా వెలగడం లేదని, రాత్రి వేళలో ప్రజలకు ఇబ్బందుకరంగా ఉంటుందన్నారు. దళితులకు స్మశాన వాటిక 1235 జీవో ప్రకారం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంబేద్కర్ దళితులకు రూ.12లక్షలు ఇస్తామని ఎన్నికల హామీ ప్రకటించి ఇప్పుడు పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఇండ్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంతటి హరీష్, అఖిల్, రమేష్, మల్లేష్, విజయ్, రాములు తదితరులు పాల్గొన్నారు.

డీజీపీని కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ - తిమ్మాజిపేట



మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ అల్తాఫ్ అహ్మద్ శనివారం తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. గద్వాల్ జిల్లా కేంద్రంలో ఉన్న ఎస్పీ కార్యాలయానికి వచ్చిన సందర్భంగా ఆయనను కలిసి బొక్కే అందించి శుభాకాంక్షలు తెలిపారు.

'డాన్స్ మాస్టర్స్ సమస్యలు పరిష్కరించాలి'

నవతెలంగాణ- కల్వకుర్తి టౌన్

కల్వకుర్తి పట్టణంలో స్థానిక ఎస్పీఆర్ జీనియస్ స్కూల్లో శనివారం జిల్లా స్థాయి డాన్స్ మాస్టర్ యూనియన్ సమావేశం నిర్వహించారు. నాగర్ కర్నూల్ జిల్లా డాన్స్ మాస్టర్స్‌కు గల సమస్యలు వారు ఎదుర్కొంటున్న పరిణా మాలు, భవిష్యత్తు ప్రణాళిక, కార్యాచరణ, యూనియన్ విధివిధానాలపై చర్చిం చారు. ప్రతి డాన్స్ మాస్టర్ యూనియన్‌లో సభ్యత్వం పొంది, గుర్తింపు కార్డ్ తీసుకోవాలని, సదరు మాస్టర్ యూనియన్ నియమనిబంధనలకు లోబడి నడు చుకోవాలని తీర్మానించారు. కార్యక్రమంలో డాన్స్ మాస్టర్ యూనియన్ జిల్లా అధ్యక్షులు భీముడు, గౌరవ అధ్యక్షులు పోలోజు సత్యం, గౌరవ సలహాదారులు మురళీధర్ రావు, సీనియర్ డ్యాన్స్ మాస్టర్, స్వర్ణభారతి కళానిలయం వ్యవస్థాప కులు నారోజు మోహన్, ఫోక్ డాన్స్ మాస్టర్ శేఖర్ అలెన్ జెఎస్ డాన్స్ అకాడమీ , సీనియర్ డాన్స్ మాస్టర్ సామ రాజు, విజయ్, యాదగిరి, అచ్చంపేట రాజు, కడ్తాల్ అంజి, కల్వకుర్తి అంజి, రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ కార్యదర్శికి సన్మానం..

నవతెలంగాణ- వెల్దండ

మండల పరిధిలోని తిమ్మినోనిపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించి ఇటీవలే జూనియర్ లెక్చరర్‌గా ఉద్యోగం సాధించిన రాజేశ్వర్‌ను గ్రామస్తులు శనివారం ఘనంగా సన్మానించారు. గ్రామానికి కార్యదర్శిగా ఆయన చేసిన సేవలు అందర్నీ కలుపుకోయే వ్యక్తి అని పలువురు కొనియాడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంగి రెడ్డి రామచంద్రారెడ్డి, యువ నాయకులు ప్రశాంత్ రెడ్డి, గండికోట రాజు, ప్రస్తుత కార్యదర్శి అరుణ శోభన్ బాబు, యాదవరెడ్డి, జైపాల్ రెడ్డి, రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు సీతారాముల కల్యాణం

నవతెలంగాణ -చారకొండ

రాష్ట్రంలోనే అపర భద్రాద్రిగా పేరుగాంచిన సిర్సనగండ్ల సీతారామచంద్ర స్వామివారి కళ్యాణం ఆదివారం శ్రీరామ నవమి పురస్కరించుకొని మధ్యాహ్నం 12గంటలకు సీతారామచంద్ర స్వాముల వారి మహా కళ్యాణోత్సవం జరుగును. నాగర్‌కర్నూల్ జిల్లా చారకొండ మండలం సీతారామచంద్రస్వామి దేవస్థానం సిర్సనగండ్ల హైదరాబాద్‌కు జిల్లా కేంద్రానికి 8 కిలో మీటర్ల దూరంలో దేవరకొండ కల్వకుర్తి రహదారిలో చారకొండ గ్రామానికి ఉత్తర దిశగా ఇర్విన్ గ్రామానికి దక్షిణంగా 5 కిలో మీటర్ల దూరంలో ఈ క్షేత్రం ఉన్నది. రామభక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణ మహోత్సవాన్ని జయప్రదం చేయండి. కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ డాక్టర్ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొంటారు. ఈ నెల 7న చిన్నరథం (పూల తేరు), 8న గరుడ సేవ, 9న పెద్ద రథం (బ్రహ్మోత్సవం) 10న గజ సేవ, దోపోత్సవం 11న చక్రతీర్థం, ఏకాంత సేవ. పైన సూచించిన బ్రహ్మోత్సవాలలో సంగీత సాహిత్య, హరికథ సంకీర్తనలు హిందూ ధర్మో ఉపన్యాసాలు సమయానుకూలంగా ఏర్పాటు చేశారు.

బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శిగా తూర్పాటి నరసింహ

నవతెలంగాణ-కొల్లాపూర్



బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా కొల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తూర్పాటి నరసింహను ఏకగ్రీవంగా బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో శనివారం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు గగనం మంతప్ప ఆధ్వర్యంలో నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో బీజేహెచ్‌పీఎస్ కార్యకర్తగా నియోజకవర్గంలో కుల సంఘం బలోపేతానికి కృషి చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా తూర్పాటి నరసింహ మాట్లాడుతూ నా ఎన్నిక కు మద్దతు తెలిపిన బీజేహెచ్‌పీఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు గగనం మంతప్పకి, రాష్ట్ర కమిటీకి, బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి యూత్ ఫెడరేషన్ కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి బలోపేతానికి కృషిచేస్తూ గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు తెలంగాణ నియోజకవర్గాల్లోని గ్రామాల్లో కుల సంఘం బలపేతా నికి కృషి చేస్తానని, కుల సమస్యలపై నిరంతరం పోరాడతానని తెలిపారు.

ముదిరాజైన పూలే విగ్రహావిష్కరణలో మత్స్యకారులు ముందుండాలి

- మత్స్యకార సహకార సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తుమ్మల ఆల్లోజీ

నవతెలంగాణ -మహబూబ్‌నగర్ డెస్క్

ముదిరాజు కులస్తుడైన మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహావిష్కరణ మహోత్సవంలో మత్స్యకారులు ముందుండి విజయవంతం చేయాలని మత్స్యకార సహకార సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తుమ్మల అల్లోజీ కోరారు. మండల కేంద్రంలోని మత్స్యకార సహకార సంఘం భవనంలో శనివారం నిర్వహించిన సమావేశంలో అయా గ్రామాల మత్స్యకార సహకార సంఘాల నాయకులతో మాట్లాడుతూ సొసైటీల్లో ఉన్న ప్రతి సభ్యుడు ఈనెల 9న పూలే విగ్రహ ఆవిష్కరణకు హాజరై నివాళ్ల అర్పించాలన్నారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం తమ జీవితాలను ధారబోసిన మహాత్ముడు జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే గొప్పతనాన్ని రాబోయ్యే తరాలకు తెలిపి స్ఫూర్తి కలిగించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. దళిత బహుజనుల బతుకుల్లో వెలుగులు నింపిన మహానీయుడి విగ్రహావిష్కరణను పల్లెపల్లెలో పండుగలా జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మత్స్యకార సహకార సంఘం జిల్లా డైరెక్టర్ మస్కూరి బంగారయ్య, మాజీ సర్పంచ్ శంకర్, మాజీ ఎంపీటీసీ గూడ కాశన్న, ఆయా గ్రామాల సొసైటీల నాయకులు ప్యాట శంకర్, కంపిండ్ల శ్రీశైలం, మార్కెండయ్య ఈర్ల శ్రీకాంత్, రాగి సత్యనారాయణ, గంగారం శ్రీను, స్వామి, సిద్ధుల శివ, నరసింహ, అంజనేయులు తదితరులు ఉన్నారు.

బీఎస్ జేఏసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఏకగ్రీవ ఎన్నిక

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్



కోడేరు మండల కేంద్రానికి చెందిన ఆది సోమనాథ్‌ను బీఎస్ జేఏసీ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈనెల 23న జిల్లా కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ స్కూల్ గ్రౌండ్‌లో జరుగు పూలే, అంబేద్కర్ జాతర కమిటీకి ఆది సోమనాథ్‌ను జిల్లా ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు నా బాధ్యతను పూర్తిస్థాయిలో అమలు చేస్తానని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

అధిక ధరలకు అమ్ముతున్న బాండ్ పేపర్లు

- సీపీఐ(ఎం) జిల్లా నాయకులు శంకర్ నాయక్





మహబూబ్‌నగర్ డెస్క్ : పట్టణంలోని సబ్ రిజిస్టార్ పరిధిలో గల స్టాంప్ వెండర్స్ రూ.20 బాండ్ పేపర్లు రూ.50లకు, రూ.50 బాండ్ పేపర్లు రూ.80లకు, రూ.100 బాండ్ పేపర్లను రూ.150లకు విక్రయిస్తూ వినియోగదారులను మోసం చేస్తున్నారని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు శంకర్ నాయక్ ఆరోపించారు. స్టాంప్ వెండర్స్‌లపై అధికారుల పర్యవేక్షణ పూర్తిగా కరువైందన్నారు. అధికారుల పర్యవేక్షణ బాండ్లు కొనేవాళ్ళు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. బ్యాంకులలో బంగారు తాకట్టు పెట్టిన బ్యాంకు అధికారులు ఇచ్చే రిసీప్టులు పోగొట్టుకున్న వారి దగ్గర నోటరీ తీసుకొస్తే బంగారు విడుదల చేస్తామని, రెన్యువల్ చేస్తామని బ్యాంకు అధికారులు చెబుతున్నారు. దీంతో ప్రజలు బాండ్ పేపర్ల కోసం స్టాంప్ వెండర్ల దగ్గరకు వెళ్తున్నారు. దీన్ని ఆసరా చేసుకున్న స్టాంపు వెండర్లు అధిక ధరలకు విక్రయిస్తున్నారన్నారు. రూ.20ల బాండ్ పేపర్లు పూర్తిగా విక్రయించడం లేదు. కొరత ఉందని చెప్తున్నారు. రూ.20ల బాండ్ పేపర్ అవసరం ఉన్నప్పటికీ లేదని చెప్తుతూ బలవంతంగా రూ.50ల బాండ్ పేపర్లు విక్రయిస్తున్నారని ఆరోపించారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకునే పరిస్థితి లేదని వారు అన్నారు. అధిక ధరలకు విక్రయిస్తున్న వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిచో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

పేదల ఆకలి తీర్చేందుకే సన్నబియ్యం పంపిణీ

- కలెక్టర్ బదావత్ సంతోష్

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

పేద ప్రజల ఆకలి తీర్చేందుకే రాష్ట్ర ప్రభుత్వం పౌర సరఫరాల శాఖ ద్వారా సన్నబియ్యం పంపిణీ చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బిజినపల్లి మండలంలోని కీమ్యాతాండలో శనివారం గిరిజనులతో కలిసి కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి భోజనం చేసి మాట్లాడారు. గతంలో పంపిణీ చేసి దొడ్డు బియ్యం ప్రజలు తినకపోవడంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరకపోవడం కాకుండా పీడీఎస్ బియ్యం పక్కదారి పట్టినట్లు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొచ్చి ప్రతి సంక్షేమ పథకంపేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతాయని అన్నారు. ఉచిత సన్న బియ్యం పథకం ఆర్థికంగా వెనకబడిన కుటుంబాలకు ఎంతో ఉపయోగపడుతుందని సంతోషం వ్యక్తం చేశారు. సన్న బియ్యం పంపిణీలో ఎవ్వరైనా ఆక్రమాలకు పాల్పడితే సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాంటి వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం భోజనం చేస్తూ ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసి సన్నబియ్యంతో వండిన అన్నం ఎలా ఉందని గిరిజన మహిళలను అడగ్గా చాలా బాగుందని సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సామ యాదయ్య, కాంగ్రెస్ నాయకులు హరీష్ రెడ్డి, రామచందర్ నాయక్, హర్యానాయక్, మార్కెట్ డైరెక్టర్ వాల్యానాయక్, మాన్యనాయ టిక్, మండల అధ్యకుడు మిద్దె రాములు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ వెంకటస్వామి, మాజీ సర్పంచులు గంగసమోని తిరుపతయ్య, అమృత్ రెడ్డి, కూచకుళ్ల వెంకట్ రెడ్డి, వెంకటస్వామి, అమర్ నాయక్, వీరేందర్ ఉన్నారు.





మహబూబ్‌నగర్ డెస్క్ : పేద ప్రజలు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఓబీసీ చైర్మన్ వంగ గిరివర్ధన్ గౌడ్ అన్నారు శనివారం బల్మూరు మండల పరిధిలోని మంగల కుంటపల్లి గ్రామంలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభించారు. ఎలాంటి అవకతవకాలు లేకుండా తెల్ల రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారు లందరికీ బియ్యం పంపిణీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ నరసింహ, శ్రీనయ్య మహేష్, తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ డెస్క్ : పెంట్లవెల్లి మండలం కొండూరు గ్రామంలో రేషన్ లబ్ధిదారులకు మాజీ సర్పంచ్ నల్లపోతుల గోపాల్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలోని రేషన్ షాప్-1 రేషన్ షాప్-2, అదేవిధంగా ఆదిరాల గ్రామంలోని రేషన్ షాపులో శనివారం సన్న బియ్యం పంపిణీని తహసీల్దార్ కార్యాలయ ఆర్ఐ శివకుమార్, మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ యువ నాయ కులు దండు నరసింహ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రగిలి కృష్ణయ్య ప్రారంభించారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ దండు చంద్రయ్య, మాజీ ఎంపీటీసీలు శశికళ శివశంకర్, కన్‌రెడ్డి అశోక్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మశన్న, మాజీ వార్డ్ మెంబర్లు రాగుల శ్రీనివాస్ రెడ్డి, మహేష్, గడ్డి గోపుల ఎల్లయ్య, వెంకట్, బెట్టరీ నాగరాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అవగారి లక్ష్మయ్య, తగిలి బాలస్వామి, చంద్రబోస్ రెడ్డి, తగిలి వెంకటస్వామి, యాదగిరి రెడ్డి, బ్యాగరి మల్లేష్, నరహరి, సుభాష్, రేషన్ షాప్ డీలర్లు జనపల్లి కర్ణాకర్, బడా పాషా పాల్గొన్నారు.

ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి



నవతెలంగాణ-కల్వకుర్తి

మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతిని శనివారం పలుచోట్ల వివిధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జరుపుకున్నారు. పట్టణంలోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు కేవీపీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిజాల పరుశరాములు మాట్లాడుతూ జగ్జీవన్ గొప్ప సామాజిక పోరాట పటిమగల్ల నాయకుడన్నారు. కార్మిక మంత్రిగా కార్మిక హక్కుల కోసం అనేక చట్టాలను తీసుకొచ్చిన మహానుభావుడని, స్వాతంత్ర సమరయోధుడుగా పీడిత జన విముక్తి సారధిగా పని చేశాడని, ఏప్రిల్ మాసమంతా మహనీయుల మాసంగా కేవీపీఎస్ నిర్వహిస్తుందని, గ్రామాలలో కులవివక్ష రూపాలను గుర్తించి ప్రతిఘటనలు నిర్వహిస్తామన్నారు.పూలే, అంబేద్కర్ జయంతుల సందర్భంగా జన జాతర నిర్వహించి సామాజిక అసమానతలను తొలగించటానికి కృషి చేయడం వలన మహనీయుల ఆశయాలను కొనసాగించటానికి వీలు కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిలుక బాల్‌రెడ్డి, యూటీఎఫ్ సీనియర్ నాయకులు టి.చెన్నయ్య, ప్రజా నాట్యమండలి జిల్లా నాయకులు కల్వకుర్తి విజయ్ కళాకారులు పాల్గొన్నారు.

తెలకపల్లి : స్వాతంత్ర సమరయోధులు భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ ఆదర్శాలను పాటిద్దామని సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి జయంతిని ఘనంగా నిర్వహించారు.





కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గుగ్గిళ్ళ కావేరి, టీచర్ పర్వతాలు, కొమ్ము ఆనంద్, బాబు జగ్జీవన్ రామ్ కమిటీ అధ్యక్షులు రెడ్డపాకుల మహేష్, మల్లేష్ బాబు, గుగ్గిళ్ళ ప్రకాష్, రాము, కొమ్ము ఎల్లస్వామి, ఖురుషద్, బాలస్వామి, ఫరీద్, శివాజీ, శివశంకర్, సురేష్ తెలకపల్లి మండల రెవెన్యూ అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ డెస్క్ : కోడేరు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర బాబు జగ్జీవన్ రామ్ జయంతిని యాపచెట్టు లాలు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. మండలంలోని కుల సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కోడేరు మండల అధ్యక్షులు, సింగిల్ విండో డైరెక్టర్ మిద్దె కృష్ణయ్య, మండల దళిత నాయకులు ఆది కురుమయ్య జోగు నాగ శేషయ్య, బీఎస్ జేఏసీ జిల్లా ఉపాధ్యక్షులు ఆది సోమనాథ్, దళిత నాయకులు ఆది కొమ్ము దానయ్య, మాజీ వార్డు సభ్యులు ఆది రాజు, పూలే, అంబేద్కర్ జయంతి కోడేరు ఉపాధ్యక్షులు ఆది మూడిళ్ల బాలకృష్ణ, ఖానాపురం అర్జునయ్య, ఆర్ఎంపీ పర్వతాలు, కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పసుపుల నాగేంద్ర, బాలలి నాగయ్య, ఎంఎస్ఎఫ్ జిల్లా నాయకులు వీరపాగ శివకుమార్, భాస్కర్, ఖానాపూర్ నాగయ్య వై.రాముడు తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ డెస్క్ : పెంట్లవెల్లి మండలం జటప్రోలు గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ముందు శనివారం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రావ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు హన్మంతు పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు శ్రీనివాసులు, నరేష్, గోపాల్, శివ, జగన్, దుస్సా, కురుమయ్య, రాకేష్ ఉన్నారు.





మహబూబ్‌నగర్ డెస్క్ : తాడూరు మండల కేంద్రంలోని డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఎస్సీ కమిటీ హాల్లో ఎమ్మార్పీఎస్ అంబేద్కర్ యువజన సంఘం, స్వేరోస్, ఎంపీడీవో, ఎమ్మార్వో వివిధ గ్రామపంచాయతీలలో ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సీనియర్ జర్నలిస్టు గడ్డం బంగారయ్య, బీఎంపీ పార్లమెంట్ ఇన్చార్జి గడ్డం విజయ్ ఈ సమావేశానికి హాజరై అతడు చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీడీవో అంజనేయులు, వివిధ గ్రామ పంచాయతీల కార్యదర్శులు, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ గడ్డం ఆంజనేయులు, అంబేద్కర్ సీనియర్ నాయకులు ఎర్రోళ్ల రామదాసు, సైదుల్, యువ నాయకులు భవాని పరశురాములు, గడ్డం రాకేష్, గడ్డం గోపి , భవాని సైదులు, రమేష్, బాలరాజు, మల్లేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

ఊరుకొండ : మండల కేంద్రంలోని కల్వకుర్తి - జడ్చర్ల ప్రదాన రహదారిపై బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షులు, మాజీ సర్పంచ్ వాగుల్ దాస్ నిరంజన్ గౌడ్, ఎమ్మార్పీస్ జిల్లా నాయకులు రాజు మాదిగ, మాజీ సర్పంచ్ మాక్యాల శ్రీను, ఎమ్మార్పీఎస్ నాయకులు పరమేష్, కొమ్ము శ్రీను, తాడెం చిన్నా, నరేష్, రామ్, దేవరాజ్, శ్రీశైలం, పరుశురాం, బీజేపీ నాయకులు దివాకర్ గౌడ్, అరవింద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ : కొల్లాపూర్ పట్టణ మండల కేంద్రంలో





బీఆర్ఎస్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగజీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

పెద్దకొత్తపల్లి : జిల్లా కేంద్రంలో బాబు జగ్జీవన్ రావ్ జయంతిని రాష్ట్ర ఎమ్మార్పీఎస్ కార్యదర్శులు జయశంకర్ కోళ్ల శివ, ఉమ్మడి జిల్లా ఎమ్మార్పీఎస్ కర్నూల్ సల్వాది వెంకటయ్య ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలవేసి కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. మండల పరిధిలోని ముష్టిపల్లి, నక్కలపల్లి గ్రామంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ మేకల మల్లేష్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో కొత్త రవీందర్ రెడ్డి, యశోద, మాజీ వార్డ్ మెంబెర్ మొట్టే సుధాకర్, కాంగ్రెస్ నాయకులు బొల్లె ఈశ్వరయ్య, కొమ్మూరు కృష్ణ రెడ్డి, కొత్త సుదర్శన్ రెడ్డి, దస్తగిరి, కుమార వెంకటస్వామి, కాళ్ళ మల్లేష్, శ్రీను, పరమేష్, వీరభద్రయ్య, లింగస్వామి, బంగారయ్యా కృష్ణయ్య, భాస్కర్ రెడ్డి, అంగన్వాడీ టీచర్ శివలీలా, ఆశ వర్కర్ కళావతి తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : బాబూజీగా ప్రసిద్ధి చెందిన జగ్జీవన్ రామ్ జాతీయ నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక న్యాయ పోరాట యోధుడు, అణగారిన వర్గాల ఆశాదీపం, సమర్థ పరిపాలనాదక్షుడు బాబూ జగ్జీవన్ రావ్ అని పలువురు కొనియాడారు. బాబు జగ్జీవన్ రావు జయంతి సందర్భంగా శనివారం మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో దళిత నాయకులు జోగు ప్రదీప్, స్వామి, కొత్త వెంకటేష్, కాళ్ళ రాజు, సురేందర్, అబ్బాసల్లి వెంకటయ్య శేఖర్, బిక్షం తదితరులు పాల్గొన్నారు.





రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకోండి

- బీసీ సంక్షేమ అభివృద్ధి శాఖ జిల్లా అధికారి ఖాజా నాజిమ్ అలీ అప్సర్



నవతెలంగాణ-తిమ్మాజిపేట

నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తెచ్చిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని జిల్లాలోని బీసీ, అత్యంత వెనుకబడిన తరగతుల ఈబీసీ నిరుద్యోగ యువతీ, యువకులు వివిధ రకాల వ్యాపారాలను నిర్వహించేందుకు సద్వినియోగం చేసుకునేలా విరివిగా దరఖాస్తులు చేసుకోవాలని వెనుకబడిన తరగతుల సంక్షేమ, అభివృద్ధి శాఖ జిల్లా అధికారి ఖాజా నాజిమ్ అలీ అప్సర్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నిరు ద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పేరుతో బీసీ అత్యంత వెనుకబడిన తరగతుల ఈబీసీ కులాల యువతీ, యువకుల వారికి బీసీ సంక్షేమ కార్పొరేషన్ ద్వారా పథకం అమలు చేయడం జరుగుతుందన్నారు. ఆయా వర్గాల జనాభా ప్రాతిపదికన జిల్లా, మున్సిపాలిటీలు, మండలాలకు యూనిట్లు కేటాయిస్తారనీ రూ.50వేల వరకు ఖర్చయ్యే యూనిట్లకు 100 శాతం సబ్సిడీ, రూ.50వేల నుంచి లక్ష వ్యయంతో కూడిన ప్రాజెక్టులకు 90 శాతం సబ్సిడీ 10 శాతం బ్యాంకు రుణం, రెండు లక్షల వరకు 80 శాతం, 4 లక్షల వరకు ఉన్న యూనిట్లకు 70 శాతం సబ్సీడీ ఇచ్చి మిగిలిన 30 శాతం బ్యాంకు రుణాల ద్వారా గ్రౌండింగ్ చేస్తుందని తెలిపారు. నిరుద్యోగులు స్వయం ఉపాధి యూనిట్లు స్థాపించుకోవడానికై బీసీ, ఈబీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు మంజూరు చేసేందుకు ప్రవేశపెట్టిన ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 14వ తేదీ వరకు గడువు ఉందని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు ఆన్‌లైన్‌లో **https://tgobmms.cgg.gov.in** లో దరఖాస్తు చేసుకొని, హార్డు కాపీలను మండల ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్‌లో అందజేయాలని కోరారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులకు ఆధార్, రేషన్ కార్డు, తాజా ఆదాయ ధృవీకరణ పత్రం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డ తరువాత జారీ చేసిన కుల ధృవీకరణ పత్రం, పాస్ పోర్ట్ సైజ్ ఫొటో జత చేసి అందజేయాలని కోరారు. రవాణా వాహనాల యూనిట్లకు దరఖాస్తు చేసుకునేవారు శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్ , వ్యవసాయ రంగ యూనిట్లకు దరఖాస్తు చేసుకునే వారు పట్టా పాసు పుస్తకం, వికలాంగులైతే సదరన్ ధృవీకరణ పత్రాలు అదనంగా జత చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి 21 నుంచి 55ఏళ్ల మధ్య వయస్సు ఉన్న వారు అర్హులు కాగా, వ్యవసాయ యూనిట్లు స్థాపించుకునే వారికి 60ఏళ్ల వరకు అవకాశం ఉందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని వారికి లక్షా 50వేల లోపు, మున్సిపాలిటీల పరిధిలో దరఖాస్తు చేసుకునేవారి కుటుంబ వార్షిక ఆదాయం రెండు లక్షలలోపు ఉండాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 10వేల మంది ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోగా కేవలం 2వేల మంది మాత్రమే తమ దరఖాస్తుల ప్రింటెడ్ హార్డ్ కాపీలను అందజేశారని, మిగిలిన వారందరూ కూడా ఆన్‌లైన్ అప్లికేషన్ ప్రింటెడ్ కాపీలను తప్పనిసరిగా ఆయా కార్యాలయాల్లో అందజేయాలని ఆయన కోరారు. ఆసక్తి ఉన్న బీసీ, ఈబీసీ వారు చివరి రోజు వరకు వేచి చూడకుండా వెంటనే దరఖాస్తు చేసుకొని ప్రభుత్వం కల్పించిన సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి కోరారు.

దేవాలయ అభివృద్ధికి సహకరిస్తా..

- ఐక్యతా పౌండేషన్ చైర్మన్, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి
- రూ.5లక్షలతో మినరల్ వాటర్ ప్లాంట్‌కు భూమి పూజ





మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి/ఊర్కొండ : పిలిస్తే పలికే దేవుడని దేవతలను కొలుస్తారు. మొక్కితే వరమిచ్చే బగవంతుడున్నారని అందరూ అంటారు. అదంతా ఒక భావన అయితే.. కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండల పరిధిలోని చౌదరిపల్లి గ్రామ ప్రముఖ ఎన్ఆర్ఐ, ఐక్యతా పౌండేషన్ చైర్మన్ టాస్క్ సీఓఓ, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సుంకిరెండి రాఘవేందర్‌రెడ్డి అడిగిన వెంటనే అక్కున చేర్చుకునే నాయకుడు, అభయం ఇచ్చి ఆదుకుంటారన్న పేరు ఆయనకు ఉంది. శనివారం ఉర్కొండ మండలం ఉర్కొండ పేట ఆంజనేయస్వామి దేవాలయంలో ఐక్యతా పౌండేషన్ చైర్మెన్ టాస్క్ సీఓఓ, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి దర్శనం అనంతరం దేవాలయానికి విచ్చేసే భక్తుల సౌకర్యార్థం రక్షిత తాగునీటి కోసమై దేవాలయ కమిటీ కోరిక మేరకు సుంకిరెడ్డి ఐక్యత ఫౌండేషన్ సహకారంతో రూ.5లక్షలతో బోర్ మోటర్‌తో సహా మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఇష్టదైవం అయిన శ్రీ పబ్బతి అంజనేయస్వామి స్వామిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని, అలాగే దేవాలయ కమిటీ విజ్ఞప్తిమేరకు భక్తుల సౌకర్యార్థం ఐక్యత ఫౌండేషన్ సహకారంతో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు భూమి పూజ చేశామని, ఎంతో ప్రాముఖ్యత కలిగిన పబ్బతి ఆంజనేయస్వామి వారికి తన వంతు సేవ చేసుకొనే భాగ్యం దక్కడం సంతోషంగా ఉందన్నారు. దేవాలయానికి సంబంధించి ఎలాంటి సహకారానికైన ముందుటామని తెలిపారు. ఇటీవల ఆంజనేయగుడి సమీపంలో జరిగిన ఘోరమైన తప్పిదమని ఈలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. దేవాలయ కమిటీ చైర్మన్, పాలక వర్గం సభ్యులు మాట్లాడుతూ అడగగానే గొప్ప మనసుతో స్పందించి మినరల్ వాటర్ ప్లాంట్, బోర్ మోటర్ ఏర్పాటు చేస్తున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డికి ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. ఆంజనేయస్వామి వారి ఆశీస్సులతో ఇంకా ఉన్నత స్థానాలకు చేరుకొని ఆయురారోగ్యాలతో ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో దేవాలయ పాలకమండ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, ఈవో సత్యచంద్రారెడ్డి, ఊరుకొండ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నిఖిల్ రెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ శ్యాంసుందర్ రెడ్డి, అయూబ్ పాషా, రమేష్ నాయక్, అబ్దుల్ సమీ, గోపి, శ్రీనివాసులు, యూత్ ప్రెసిడెంట్ ఆదినారాయణ, వహీదోద్దీన్, మనోహర్ రెడ్డి, ఆరిఫ్, పాలక మండలి సభ్యులు ఆలయ అర్చకులు దత్తాత్రేయ శర్మ, మహేష్, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

దర్గా అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తా..

మండల పరిధిలోని ఊరుకొండ పేట అమినోద్దీన్ వాలియా దర్గా నూతన నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు అందించి దర్గా అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. శనివారం అమినోదీన్ వాలియా దర్గాలో ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. కార్యక్రమంలో ముస్లిం సోదరులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
గద్వాల-నారాయణపేట
ఆదివారం | ఏప్రిల్ 06.2025 | www.navatelangana.com

సన్న బియ్యం అందించటమే ప్రభుత్వ లక్ష్యం

• ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



నవ తెలంగాణ - ఊట్కూర్

పేదలందరికీ సన్న బియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మక్తల్ నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు.శనివారం మండల పరిధిలోని పులిమామిడి ,నిల్‌గుర్తి గ్రామంలో శనివారం సన్న బియ్యం మక్తల్ నియోజవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ప్రారంభించారు. గ్రామంలో రేషన్ దుకాణంలో లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలోని సన్న బియ్యం పథకం చారిత్రాత్మకం అన్నారు. ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో ప్రతి పేదవాడికి సన్న బియ్యం చేరాలనే గొప్ప సంకల్పంతో సన్న బియ్యం పథకం రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభం చేయడం జరిగిందన్నారు. అనంతరం గ్రామంలోని సోనమ్మ ఇంట్లో వారి కుటుంబ సభ్యులతో కలిసి ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యంతో చేసిన భోజనాన్ని ఎమ్మెల్యే తిని రుచి చూశారు. కార్యక్రమంలో తహసీల్దార్ చింత రవి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి,తహసిల్దార్ చింత రవి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు విగ్నేశ్వర్ రెడ్డి, స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామస్తులు లబ్ధిదారులు ప్రజలు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై దాడులు

• ఆరుగురిపై కేసు నమోదు



నవ తెలంగాణ - ఊట్కూర్

మండల కేంద్రమైన ఉట్కూర్ శివారులో కొంతమంది డబ్బులు పందెం పెట్టుకుని పేకాట ఆడుతుండగా పక్కా సమాచారంతో టాస్క్ ఫోర్స్, ఉట్కూర్ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి ఆరుగురు వ్యక్తులను పట్టుకుని వారి వద్ద నుండి 7,700/ రూ.,6 సెల్ ఫోన్లు, 3 బైక్‌లు, పేకముక్కలు స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించి గేమింగ్ యాక్ట్ ప్రకారం ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగిందని ఉట్కూర్ ఎస్సై కృష్ణంరాజు తెలిపారు.

ప్రతి నెల 30న పౌర హక్కుల దినోత్సవం అధికారికంగా నిర్వహించాలి: కేవీపీఎస్



నవతెలంగాణ - గట్టు

మండలం పరిధిలోని గొర్లఖాన్ దొడ్డి గ్రామంలో కేవీపీఎస్ గ్రామ కమిటీ ఏర్పాటు చేశారు. ఇట్టి కార్యక్రమానికి కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రెప్ప పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో దళితుల పైన వీక్షత రూపాలను రూపుమాపాలని దళితులు వివక్షతకు గురవుతూ ఉంటే ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని ప్రతినెల 30 తారీఖున ప్రతి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం అధికారికంగా జరపాలని కొనియాడారు. గ్రామ కమిటీ గ్రామ కార్యదర్శి రాజు, ఉప కార్యదర్శి ప్రకాశం, గ్రామ అధ్యక్షుడు దావీదు, ఉపాధ్యక్షుడు చిన్న గజ్జన్న, కమిటీ సభ్యులు ఆంజనేయులు, నారాయణ, ఉరుకుందు తోకరాజు, ఆదాము, పొండి నరసింహులు, ప్రకాష్, రోడ్డప్ప, చిన్న నరసింహులు, ఏసన్న, తోలుర శాంతిరాజు, ప్రభు, బుజ్జి గుండన్న తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరాలో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు: ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

నవ తెలంగాణ- బాలానగర్.



మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రజలకు తాగునీటిని సరఫరా చేసే విషయంలో నిర్లక్ష్యం వహించే వాటర్ మెన్ లపై కఠిన చర్యలు తీసుకుంటామని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి హెచ్చరించారు. గతంలో కూడా హెచ్చరికలు చేసినా తమ వైఖరిని మార్చుకోని వాటర్ మెన్ లను విధుల నుండి తొలగించి వారి స్థానంలో కొత్తవారిని నియమించడానికి కూడా వెనకాడబోమని స్పష్టం చేశారు. తాగునీటిని ఎక్కడ వృధా చేయరాదని కుళాయిలకు నల్లాలు అమర్చాలని సూచించారు ప్రస్తుతం వేసవి కాలంలో ఎండలు ముదురుతున్న నేపథ్యంలో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా చూసుకోవల్సిన బాధ్యత మిషన్ భగీరథ అధికారులు, సిబ్బంది పైనే ఉందని చెప్పారు. ఈ విషయంగా శనివారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో మిషన్ భగీరథ వాటర్ మెన్ ల పనితీరుపై తమకు ఇప్పటికే అనేక ఫిర్యాదులు అందాయని తెలిపారు. కొంతమంది వాటర్ మెన్ లు సకాలంలో నీటిని విడుదల చేయకపోవడం, నిర్ణీత వేళలలో తగినంత సమయం నీటి సరఫరా చేయకపోవడం వల్ల పలు గ్రామాలలో ప్రజలు త్రాగునీటి కి ఇబ్బందులు పడుతున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. పరిశ్రమలు ఉన్న ప్రాంతాలలో ప్రజలకు తక్కువ నీటిని సరఫరా చేసి తమకు కావాల్సిన పరిశ్రమలకు ఎక్కువ నీటిని పంపిణీ చేస్తున్నట్లు కూడా ఫిర్యాదులు అందాయన్నారు.ప్రత్యేకించి బాలానగర్, జడ్చర్ల మండలాల్లో వాటర్ మెన్ లపై విద్యుత్ సిబ్బందిపై అనేక ఫిర్యాదులు వచ్చాయని ఇలాంటి ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఈ ఫిర్యాదుల నేపథ్యంలో విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న వాటర్ మెన్ లను ఉద్యోగాల నుంచి తొలగించే అవకాశం ఉన్నా మానవతా దృక్పథంతో తాము ఆ పని చేయలేదన్నారు. అయితే ప్రస్తుతం వేసవిలో ఎండలు ముదురుతున్న నేపథ్యంలో వాటర్ మెన్ ల కారణంగా ప్రజలు నీళ్ల కోసం ఇబ్బంది పడాల్సిన పరిస్థితి వస్తే మాత్రం తాను సహించేది లేదని అనిరుధ్ రెడ్డి హెచ్చరించారు. ఇకనైనా వాటర్ మెన్ లు తమ విధులను సక్రమంగా నిర్వహిస్తూ నిర్ణీత వేళలలో నీటిని సరఫరా చేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు. మిషన్ భగీరథ అధికారులు కూడా నీటి సరఫరాను, వాటర్ మెన్ ల పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని ఎమ్మెల్యే కోరారు.

ఐటీయూసీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా బి.కృష్ణ యాదవ్,పి.సురేష్

నవ తెలంగాణ మహబూబ్ నగర్



కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు పోరు ఆగదని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎం.డి.యూసుఫ్ హెచ్చరించారు.శనివారం జిల్లా కేంద్రంలోని రెడ్ క్రాస్ సొసైటీ భవన్ లో జరుగుతున్న ఏఐటీయూసీ 12వ జిల్లా మహాసభల ముగిసినట్లు నాయకులు ప్రకటించారు.ఏఐటీయూసీ మహబూబ్ నగర్ నూతన అధ్యక్ష కార్యదర్శులుగా భాగీ కృష్ణయ్య యాదవ్ పి సురేష్ జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

• ఎస్సై వెంకటేశ్వర్లు



నవతెలంగాణ - నారాయణపేట

ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా కేంద్రం పరిసర ప్రాంత ప్రజలు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్సై వెంకటేశ్వర్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు బ్యాంకుల నుండి డబ్బులు డ్రా చేసుకొని ఇంటికి వెళ్లే సమయంలో, షాపింగ్ చేసే సమయంలో, డబ్బులు ఎక్కువగా ఉండి బ్యాంకుకు తీసుకెళ్లే సమయంలో దొంగలు మన దగ్గరలో ఉండి ప్రజలను ఏమార్చి ఏమర పాటుగా ఉన్నప్పుడు రెప్పపాటులో దొంగతనాలు చేస్తు పారిపోతున్నారని అలాంటి వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నారాయణపేట పోలీసులు కరపత్రాలు ద్వారా శనివారం జిల్లా కేంద్రంలోని బ్యాంకుల వద్ద, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద, గోల్డ్ మార్కెట్ల వద్ద, షాపింగ్ మాల్స్ వద్ద, ఆర్డీవో ఆఫీస్, బస్టాండ్ల వద్ద, ప్రధాన చౌరస్తాల్లో కరపత్రాలను పంచుతూ ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించినట్లు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.

బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



గద్వాలలో..

నవతెలంగాణ- జోగులాంబ గద్వాల

సమానత్వం, సామాజిక న్యాయం కోసం అహర్నిశలు శ్రమించిన డా॥ బాబు జగ్జీవన్ రామ్ జీవితం ప్రతి ఒక్కరికీ మార్గదర్శకంగా నిలవాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. శనివారం గద్వాల్ కేంద్రంలోని జిల్లా ఆసుపత్రి ఎదురుగా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డా॥ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకల సందర్భంగా, జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావుతో కలిసి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డా॥ బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమరయోధుడిగా మాత్రమే కాకుండా, స్వాతంత్ర్యం అనంతర భారత నిర్మాణంలో అపూర్వమైన సేవలు అందించిన మహనీయుడని అన్నారు. 1908 ఏప్రిల్ 5న జన్మించిన ఆయన స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని, అనంతరం దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన గొప్ప నాయకుడిగా నిలిచారని తెలిపారు. ఆయన అత్యంత కాలం కేబినెట్ మంత్రిగా కొనసాగిన ఘనత గల నేత మాత్రమే కాకుండా, భారత మాజీ ఉప ప్రధాన మంత్రిగా, కార్మిక శాఖ మంత్రిగా, వ్యవసాయ మంత్రిగా, రక్షణ మంత్రిగా వివిధ కీలక బాధ్యతలు నిర్వహించారని తెలిపారు. వ్యవసాయ మంత్రిగా పనిచేసి గ్రీన్ రివల్యూషన్‌ను సమర్థవంతంగా అమలు చేసి దేశాన్ని ఆహార ధాన్యాల పరంగా స్వయం సమృద్ధిగా మార్చిన వారని పేర్కొన్నారు. రక్షణ మంత్రిగా ఇండో-పాక్ యుద్ధ సమయంలో భారతదేశానికి విజయాన్ని సాధించిపెట్టడంలో ఆయన నాయకత్వం విశేషమని, బంగ్లాదేశ్ స్వాతంత్ర్యంలో ఆయన పాత్రను మరువలేమని అన్నారు. సామాజిక విప్లవానికి ఆయన చేసిన కృషి అపూర్వమని, డా॥బి.ఆర్.అంబేద్కర్ గారి తీరునే ఆయన కూడా అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడారని తెలిపారు. అంటరానితనాన్ని నిర్మూలించేందుకు చేసిన కృషి సమాజానికి దిశానిర్దేశకంగా నిలిచాయని అన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం అహర్నిశలు శ్రమించిన నేతగా బాబు జగ్జీవన్ రామ్ భారత చరిత్రలో నిలిచిపోయారని అభిప్రాయపడ్డారు. నేటి యువత ఆయన జీవితం నుండి ప్రేరణ పొందాలాని, ఆయన ఆదర్శాలను అనుసరించాలని కలెక్టర్ అన్నారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, ఆర్డీఓ శ్రీనివాస రావు, బీసి సంక్షేమ అధికారి సరోజ, ఎస్సీ సంక్షేమ అధికారి రమేష్ బాబు, డీపీఓనాగేంద్రం,తహసీల్దార్ మల్లికార్జున్, దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బిజినెస్ డెస్క్ : ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు తొలి దళిత ఉప ప్రధాని డా॥ బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయమని మల్దకల్ గ్రామ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ఆర్.ప్రవీణ్ కుమార్ అన్నారు. మల్దకల్ మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా మల్దకల్ మాజీ సర్పంచ్ యాకోబు, మాజీ ఎంపీటీసీ లక్ష్మన్న, తిమ్మరాజు, బద్రి, శ్రేణులతో కలిసి పూలమాలలు ఘన నివాళులు అర్పించారు.



మక్తల్‌లో..







గట్టులో..



గద్వాలలో..

అనంతరం ఆర్.ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజల కోసం బడుగు బలహీనవర్గాల అభివృద్ధి కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడని ఆయన సేవలు స్ఫూర్తిదాయ కమని ఆయన మార్గం ఎప్పటికీ మంచి జాతీయ నాయకుడిగా పార్లమెంటు సభ్యులుగా కేంద్ర మంత్రిగా అన్నగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని జీవితంలో ఎనలేని సేవలు అందించారని ఆధునిక ప్రజాస్వామ్యం వ్యవస్థకు పునాదులు వేసిన గొప్ప సమరయోధుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు ఆర్.బాబు, జనరల్ సెక్రెటరీ జుట్టు సురేష్, జాయింట్ సెక్రెటరీ కొట్టం రాజేష్, గౌరవ సలహాదారులు ప్రభాకర్, బంటు తిమ్మప్ప, మేస్త్రి సంజీవులు, బుచ్చన్న, ఆర్.వీరన్న, ఆర్.దేవరాజు, చందు, గువ్వల చిన్న రాజు, సలహాదారులు లబ్బరి వెంకటేష్, శేఖర్, ఆర్.సంజీవ్, రమేష్, ప్రభాకర్, అశోక్, మల్దకల్, రాజేష్, ఆనందరావు, ఏర్పుల తిమ్మప్ప, ప్రతాప్, చంద్రశేఖర్, సామెల్ సైమన్, భరత్, దాసర అజయ్, నందు, రాజు, పీటర్సన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

అయిజ :ఐజ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో అఖిలపక్ష కమిటీ సభ్యులతో కలిసి బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పల్లయ్య మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి, సంక్షేమం కోసం అలుపెరుగని కృషి చేసిన సంఘ సంస్కర్త, స్వాతంత్ర్య సమరయోధులు, భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. సామాజిక సమానత్వం, అస్పృశ్యత నిర్మూలన కోసం బాబు జగ్జీవన్ రామ్ గారు చేసిన అవిశ్రాంత పోరాటం ప్రతి భారతీయుడికి స్ఫూర్తి, ప్రజాస్వామికులు స్వాతంత్ర్య పోరాట యోధుడు, మంచి పాలనా దక్షత కలిగిన నాయకుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిల పక్ష కమిటీ నాయకులు విజయభాస్కర్ రెడ్డి, పులికల్ భీమన్న, మాజీ సర్పంచ్ రాగూర్ కృష్ణ, బీఆర్ఎస్వీ టౌన్ మాజీ ప్రెసిడెంట్ కుర్వ వీరేష్, సుబ్బు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

గట్టు: మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ఎంపీడీవో కార్యాలయం లోని ఎంపీడీవో చెన్నయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్118వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో కేవీపీఎస్ రాష్ట్ర నాయకులు గట్టు మారెప్ప యువకులు తదితరులు పాల్గొన్నారు.

జోగులాంబ గద్వాల : బస్టాండు సమీపంలోని ఆర్టీసీ కార్మికులు ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ వెల్ఫేర్ సంఘం తరపున డాక్టర్॥ బాబు జగ్జీవన్ రావు గారి 118వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఇందులో రాష్ట్ర నాయకులు లక్ష్మయ్య, సీనియర్ నాయకులు, కే.భాస్కర్, డిపో సెక్రటరీ ధరణి, ప్రభాకర్, రీజనల్ ప్రచార కార్యదర్శి సురేష్ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

జోగులాంబ గద్వాల: గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఉన్న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఆయన విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా గద్వాల టౌన్ అంబేద్కర్‌నగర్‌లో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి డాక్టర్ బాబు జగ్జీవన్ రావు విగ్రహానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు. అనంతరం కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రావు 1908 ఏప్రిల్ 5న బీహార్‌లో జన్మించారు. చిన్న వయసులోనే కార్మికశాఖ మంత్రిగా పని చేశారు. 50 ఏళ్ల రాజకీయ జీవితంలో ప్రజల కోసం పోరాటం చేసిన ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, అణగారిన వర్గాల అభ్యుదయానికి కృషిచేసిన భారతదేశం గర్వించ దగ్గ దళిత నాయకులు సంఘ సంస్కర్త అని తెలిపారు. వ్యవసాయ మంత్రిగా పని చేసినప్పుడు హరిత విప్లవానికి శ్రీకారం చుట్టారు. 1977 నుండి 1979 వరకు దళితులలో తొలి ఉప ప్రధానిగా పని చేశారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ ఆశయాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధర్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, ఆలయం కమిటీ చైర్మన్ బోయ వెంకటరాములు, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ కౌన్సిలర్స్ మురళి, నరహరి శ్రీనివాసులు, పూడూరు కృష్ణ శ్రీను, నరహరి గౌడ్, షుకుర్, ఆలయం కమిటీ డైరెక్టర్ వెంకటేష్, నాయకులు గోవిందు, అజయ్, ఆలూరు రామయ్య శెట్టి, వెంకటన్న, రిజ్వాన్, కురుమన్న, ధర్మ నాయుడు, సంగాల నర్సింహులు, దౌలన్న, తుమ్మల నర్సింహులు , అన్వర్, విజయ్, శంకర్, గంగాధర్ గౌడ్, పవన్ యాదవ్, పరుశురాముడు, గువ్వల గోపాల్, కిరణ్, మన్యం, యం.కే.ప్రవీణ్, మోహన్ యాదవ్, షాషా, బాలాజీ, మొయినుద్దీన్, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మల్దకల్: మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని నిర్వహించారు. కార్యక్రమానికి జోగులాంబ గద్వాల జిల్లా కేవీపీఎస్ ప్రధాన కార్యదర్శి కర్రెప్ప హాజరు కావడం జరిగింది. బాబు జగ్జీవన్ రావ్ పటానికి పూలమాలవేసి దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఆయా రాష్ట్రాలలో దళితులపైన దాడులు మహిళల పైన అత్యాచారాలు హత్యలు గ్యాంగ్ రేప్లు ఎక్కువయ్యాయని తెలిపారు. గ్రామాలలో ఇప్పటికీ కుల వివక్షత రూపాలు దళితులను ఆంజనేయ స్వామి టెంపుల్‌లోకి రానివ్వకపోవటం, రచ్చబండలపైన కూర్చొనివ్వకపోవటం, మహిళల పైన అత్యాచారాలు చేసి హత్యలు చేయటం, కులాంతర వివాహాలు దళితులు చేసుకుంటే వారిని హత్య చేయటం ఇలా అనేకం నేటి యుగములో చోటు చేసుకోవటానికి కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలు అట్టివారిపట్ల చట్టరీత్యా చర్యలు తీసుకోకపోవడం ద్వారా యువకులు చెడిపోతున్నారు.కార్యక్రమంలో మల్లకల్ మండలం గ్రామ కార్యకర్తలు ఏసన్న సీఐటీయూ పొంటన్న, నరసింహులు, సుందరాజు, రాజు, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మక్తల్: మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సమసమాజ స్థాపన కోసం వారు చేసిన కృషి మరువ లేనిది భారత రాజకీయం సామాజిక న్యాయ రంగాలలో గణనీయమైన పాత్ర పోషించారని ఆయన భావజాలం నేటి తరానికి ప్రేరణగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు మరియు అభిమానులు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

నారాయణపేట: సమ సమాజ దార్శనికుడు బాబు జగ్జీవన్ రామ్ అని ఆయన జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి హాలు లో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 118





నారాయణపేటలో..

వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తో పాటు జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ముఖ్య అతిథిలుగా హాజరై జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడిగా, ఉప ప్రధానిగా, సామాజిక వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన సమ సమాజ దార్శనికుడిగా జగ్జీవన్ రామ్ దేశానికి అందించిన సేవలు మహెూన్నతమైనవని కొనియాడారు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ.. అంటరానితనం, కులం పేరుతో కొనసాగుతున్న సామాజిక వివక్ష సంపూర్ణంగా సమసిపోయే దిశగా మనందరం పని చేసినప్పుడే బాబు జగ్జీవన్ రామ్‌కు ఘనమైన నివాళి అర్పించిన వారమవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి ఉమాపతి, డీ.ఎస్.పీ నల్లపు లింగయ్య, డీఆర్డిఏ మొగులప్ప, డీ పీఆర్ఓ ఎం.ఏ రషీద్, ఎస్సీ కార్పొరేషన్ ఈ.డి.అబ్దుల్ ఖలీల్, ఏ.ఓ.జాన్ సుధాకర్, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ సైదులు, దళిత సంఘాల నాయకులు మహేష్, శరణప్ప, రమేష్, వెంకటేష్, సత్యనారాయణ, సూర్యకాంత్, గడ్డం కృష్ణయ్య, వసతి గృహాల వార్డెన్లు, కలెక్టరేట్ ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

నారాయణపేట: భారతదేశ మొట్టమొదటి మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ పోలీసులతో కలిసి బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సామాజిక అసమా నతలకు ఎదురు చెబుతూ అణగారిన వర్గాల అభ్యుదయానికి పాటుపడిన సంఘసంస్కర్త అని విద్యా, వ్యవసాయం, రక్షణ, కార్మిక రంగాల్లో కీలకంగా సేవలందించిన గొప్ప వ్యక్తి అని, కుల రహిత సమాజం కోసం సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శ నేత అని ఆయన సేవలు మరువలేనివి అని ఎస్పీ అన్నారు. మనం కూడా ఆయన ఆశయాలను స్మరించుకుంటూ సమానత్వం సోదర భావం కలిగిన సమ సమాజ నిర్మాణం కోసం ప్రయత్నించాలని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఎన్.లింగయ్య, ఆర్.ఐ.నరసింహ, ఆర్ఎస్ఐ శివశంకర్, ఎస్సై సునీత, ఎస్.బి.డీ.సీ.ఆర్.బి, ఐటీ కోర్ స్టాఫ్, ఆర్మడు రిజర్వు పోలీసులు పాల్గొన్నారు.

మక్తల్: స్వాతంత్ర్యసమరయోధుడిగా, సంఘసంస్కర్తగా తన పరిపాలనా దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలందించిన మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ గారి 117వ జయంతి సందర్భంగా మక్తల్ మాల మహానాడు సంఘం మండల అధ్యక్షుడు బండారి బాలు ఆధ్వర్యంలో నిర్వహించి జగ్జీవన్ రామ్ గారి చిత్రపటానికి పూలమాలవేసి ఆ గొప్ప యోధుడికి నమస్సుమాంజలి ఘనంగా నివాళులు అర్పించారు. మాట్లాడుతూ ఆయన యొక్క సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బండారి మల్లేష్, బండారి రవి, బండారి చెన్నప్ప, బండారి ఉపేంద్ర, బండారి మహదేవ్, ఎలిగండ్ల బాలప్ప, శివ బండారి సాయి, బండారి జగదీష్, బైని తదితరులు పాల్గొన్నారు.









మల్దకల్‌లో..

